సాక్షి
చిత్తూరు

శుక్రవారం। 24। మే। 2024



ఫలితాలపై విశ్లేషణల జోరు
ఈనెల 13న ఎన్నికల సమరం ముగిసింది. ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమైంది. ఫలితాలపై జోరుగా విశ్లేషణలు సాగుతున్నాయి. - 8లో



టమాట ధరకు రెక్కలు !
టమాటా ధర నెలరోజులుగా పెరుగుతోంది. పలమనేరు మార్కెట్‌లో ప్రస్తుతం 15 కిలోల బాక్సు ధర రూ.500లకు చేరింది. - 8లో



పొలాలపై ఏనుగుల దాడి
పులిచెర్ల మండలంలోని పొలాలపై ఏనుగులు దాడి చేశాయి. మామిడి చెట్లతోపాటు డ్రిప్, పైపులైన్లను ధ్వంసం చేశాయి. - 8లో

న్యూస్‌రీల్

గంగమ్మ హుండీ ఆదాయం రూ.8.38 లక్షలు



ఆలయంలో హుండీలోని కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

పలమనేరు: పట్టణంలోని తిరుపతి గంగమ్మ ఆలయంలో నిర్వహించిన జాతరలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.8.38 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో కమలాకర్ తెలిపారు. ఆలయ అధికారులు, పట్టణానికి చెందిన పెద్దల సమక్షంలో గురువారం హుండీలోని కానుకలను లెక్కించినట్లు తెలిపారు. సారెలు, సేవా టికెట్లు, హుండీ ద్వారా వచ్చిన నగదు రూ.8.38 లక్షలు వచ్చినట్లు తెలిపారు. గత ఏడాది రూ.8.06 లక్షలు వచ్చిందని, ఈ దఫా రూ.32 వేలు అదనంగా వచ్చినట్లు తెలిపారు. ఈ దఫా ఎన్నికల కారణంగా ఆర్భాటాలకు పోకుండా జాతరను నిర్వహించినా హుండీ ఆదాయం పెరగడం విశేషం. ఇందుకు కారణమైన పట్టణ వాసులు, మీడియా ప్రతినిధులు, పోలీసులకు ఈవో కృతజ్ఞతలు తెలిపారు.

కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : కౌంటింగ్ కేంద్రంలో బారికేడ్స్‌ను పక్కాగా ఏర్పాటు చేయాలని చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు ఆదేశించారు. ఆయన గురువారం ఎస్వీ సెట్ కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూముల వద్ద 24 గంటలు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఆయా నియోజకవర్గాల కేంద్రాల్లో ప్రత్యేకంగా బారికేడింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ అధికారులు సమన్వయంతో పని చేయాలని, అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పూతలపట్టు ఆర్‌ఓ చిన్నయ్య, చిత్తూరు అసెంబ్లీ ఏఆర్‌ఓ అరుణ, మెటీరియల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి షణ్ముగం, చిత్తూరు తహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీజీ వ్యాక్సిన్ విధిగా వేయించాలి



వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ

చిత్తూరు రూరల్(కాణిపాకం): బీసీజీ వ్యాక్సిన్‌ను విధిగా అందరికీ వేయించాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ ప్రభావతిదేవి తెలిపారు. ఆమె గురువారం చిత్తూరు నగర పరిధిలో చేపట్టిన బీసీజీ వ్యాక్సినేషన్‌ను తనిఖీ చేశారు. అర్బన్ హెల్త్ సెంటర్లల్లో రికార్డులను పరిశీలించారు. బీసీజీ వ్యాక్సినేషన్ అమలుతీరుపై ఆరా తీశారు. గుర్తించిన వారందరికీ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ప్రణాళిక ప్రకారం లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

విధ్వంస కుట్ర?

నగరి నియోజకవర్గం పుత్తూరులో టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ అత్యుత్సాహం ప్రదర్శించారు. ఓట్ల లెక్కింపు జరగముందే తానే ఎమ్మెల్యే అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటుచేయించారు. కొందరు దీన్ని చూసి అంత తొందరేల భానూ.. అంటూ నవ్వుకున్నారు. ఇదంతా ఒక పథకం ప్రకా రం రెచ్చగొట్టడమేనని భావిస్తున్నారు. నేర చరిత కలిగిన వారిని జనంలోకి రప్పించడం.. గతంలో గంజాయి సరఫరా జరిగిందని ప్రచారం జరిగిన ప్రాంతంలో బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభించడం ఏంటని చర్చించుకుంటున్నారు. అది బ్యాడ్మింటన్ కోర్టు కాదు.. విధ్వంస కుట్రలకు కేంద్రంగా చేసుకున్నారని అనుమానిస్తున్నారు. ఇదంతా ఎన్నికల కమిషన్‌కు కనబడలేదా అని జనం ప్రశ్నిస్తున్నారు.

- ఓట్ల లెక్కింపునకు ముందే ఎమ్మెల్యే భానుప్రకాష్ అంటూ ఫెక్సీలు
- అంత తొందరెందుకు భాను అంటున్న నగరి ప్రజలు
- పట్టించుకోని ఎన్నికల అధికారులు
- కోడ్ ఉల్లంఘించి గతంలో మూసివేసిన జిమ్‌లో బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం
- గంజాయి కేసులో అరెస్టయిన వారే బాడ్మింటన్ కోర్టు నిర్వాహకులు
- విధ్వంసాలు సృష్టించేలా టీడీపీ చర్యలు



ఎమ్మెల్యే భానుప్రకాష్ అంటూ టీడీపీ నేతలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ



బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభోత్సవంలో గాలి భానుప్రకాష్

నగరి : ఆలూ లేదు, చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుంది టీడీపీ నేతల పరిస్థితి. ఓట్ల లెక్కింపు జరగలేదు. గెలుస్తారో లేదో కూడా తెలియదు. నగరిలో టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ ఎమ్మెల్యే అంటూ పుత్తూరు పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటుచేయడం హాస్యాస్పదంగా మారింది. ఇదేం విడ్డూరం అంటూ జనం నవ్వుకుంటున్నారు.

పుత్తూరు మున్సిపాలిటీ చింతలగుంటలో గతంలో బీఎస్ జిమ్ నిర్వహించేవారు. ఏడాది క్రితం ఈ జిమ్ నిర్వాహకుడు టీడీపీ నేత హరి విశాఖపట్నం అరకు వద్ద గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పోలీసులకు చిక్కాడు. ఆ తర్వాత ఆ జిమ్ నిరుపయోగంగా మారింది. ఈ జిమ్ నుంచే గంజాయి సరఫరా జరిగేదంటూ అప్పట్లో వార్తలు చక్కర్లు కొట్టాయి. అనంతరం ప్రచారాల్లోను, పలు కార్యక్రమాల్లోను టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్‌తో పాటు గంజాయి స్మగ్లర్, అతని అనుచరులు పాల్గొనడం అప్పట్లో వివాదాస్పదమైంది. వివాదాలకు చిరునామాగా ఉన్న వీరంతా తాజాగా మరో వివాదానికి తెరతీశారు. నిరుపయోగంగా ఉన్న జిమ్‌ను బ్యాడ్మింటన్ కోర్టుగా మార్చి ఎన్నికల కోడ్ ఉండగానే టీడీపీ అభ్యర్థితో ప్రారంభోత్సవం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో భానుప్రకాష్ ఎమ్మెల్యే, నగరి అంటూ ముద్రించి ప్రదర్శనగా ఉంచారు.

కోడ్ వర్తించదా?

ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్న టీడీపీ నాయకులకు ఎన్నికల నిబంధనలు వర్తించవా అంటూ నగరి నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బహిరంగంగా ఒక అభ్యర్థి ఎమ్మెల్యే అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి ప్రారంభోవాలు చేస్తుంటే వారిపై చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

రెచ్చగొట్టి విధ్వంసాలకు పాల్పడేందుకేనా?

ఎన్నికల ఫలితాలు వెలువడక ముందే పుత్తూరు టీడీపీ నాయకుల దుశ్చర్యను చూసి వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానిక ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. రాజకీయ పార్టీలను రెచ్చగొట్టి.. గొడవలు సృష్టించి విధ్వంసాలకు పాల్పడేందుకే పథకం వేశారని స్థానికులు భయపడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో అల్లర్లు సృష్టించేందుకే నేరచరిత కలిగిన వారిని టీడీపీ నాయకులు జనంలోకి తీసుకొస్తున్నట్లు సమాచారం.

తిరువీధుల్లో మెరిసిన గోవిందుడు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గోవిందరాజస్వామివారు రథంపై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గోవింద నామ స్మరణ చేస్తూ రథాన్ని లాగుతూ పరవశం చెందారు. కళా బృందాలు, కోలాట బృందాల నృత్య ప్రదర్శనల నడుమ తిరునగరిలో రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.



రథాన్ని లాగుతున్న అశేష భక్తజనం

తిరుపతి కల్చరల్ : బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రధానమైన రథోత్సవానికి భక్తులు పోటెత్తారు. ఉదయం 6.15 గంటలకు ప్రారంభమైన రథోత్సవం కర్ణాలవీధి, భేరివీధి, గాంధీరోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథ మండపం వద్దకు చేరుకుంది. భక్తులు దారిపొడవునా స్వామికి కొబ్బరికాయలు సమర్పించి, హారతులు పట్టారు. దాతలు భక్తులకు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామి, నమ్మాళ్వార్ల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. సాయంత్రం 5.30 నుంచి 6 గంటల వరకు ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు అశ్వవాహన సేవ అత్యంత వేడుకగా సాగింది.

జిల్లాలోనే ఏనుగుల సంఖ్య ఎక్కువ

- ప్రారంభమైన సౌత్ ఇండియా సర్వే
- శనివారంతో ముగియనున్న ప్రక్రియ
- డీఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న డీఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: రాష్ట్రంలోనే జిల్లాలో ఏనుగుల సంఖ్య ఎక్కువగా ఉందని డీఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం చిత్తూరులోని డీఎఫ్‌ఓ కార్యాలయంలో ప్రతి ఏటా మే నెలలో జరిగే సౌత్ ఇండియా ఏనుగుల గణన వివరాలు ఆయన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఒకేసారి సర్వే జరుగుతుందన్నారు. సౌత్ ఇండియాకు కర్ణాటక రాష్ట్రం నోడల్ ప్రాంతంగా, ఏపీకి చిత్తూరు జిల్లా నోడల్ ప్రాంతంగా ఉన్నట్టు తెలిపారు. రాష్ట్రంలో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, అనంతపురం, పార్వతీపురం, విజయనగరం జిల్లాల్లో ఏనుగుల గణన చేస్తున్నట్టు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో దాదాపు 90 నుంచి 100, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో 30 నుంచి 40, పార్వతీపురం, విజయనగరం జిల్లాల్లో 14 వరకు ఏనుగుల సంఖ్య ఉన్నట్టు అంచనా వేసినట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 వరకు ఏనుగులు ఉన్నాయని, అందులో చిత్తూరు జిల్లాలో 100 వరకు ఉన్నట్టు వివరించారు. ప్రతి సంవత్సరం విద్యుదాఘాతంతో 10 వరకు ఏనుగులు చనిపోతున్నట్టు తెలిపారు. గజ దాడుల్లో మనుషులు 9 మంది వరకు మరణిస్తున్నట్టు వెల్లడించారు.

సర్వే ఇలా:
జిల్లాలో చిత్తూరు ఈస్ట్, వెస్ట్, పలమనేరు, కుప్పం, పుంగనూరు ప్రాంతాల్లో సర్వే జరుగుతోందన్నారు. ఎక్కువగా పలమనేరు, కుప్పం, పుంగనూరు ప్రాంతాల్లో ఏనుగులు ఉన్నట్టు పేర్కొన్నారు. జిల్లాలోని 66 బీట్స్‌లో 130 మంది ఎఫ్‌బీఓలు, ఏబీఓలు, వారికి సాయంగా మరో 20 మంది గణనలో పాల్గొంటున్నట్టు తెలిపారు. మొదటి రోజు 15 కిలోమీటర్లు పరిశీలించి ఏనుగుల పాదముద్రలు, పేడ, చెట్లను నెట్టడం, రాకడం వంటి ఫ్లగ్ మార్క్ ఆధారంగా లెక్కించినట్టు తెలిపారు. రెండోరోజు 2 కిలోమీటర్లు ఇదే పద్ధతిని కొనసాగిస్తారన్నారు. మూడోరోజు ఏనుగులు ఎక్కువగా నీరు తాగడానికి వచ్చే చెరువులు, కుంటల వద్ద వాటిని గుర్తిస్తారని తెలిపారు. సర్వేలో చిన్నా, పెద్ద, ఆడా, మగ విభాగాలుగా ఏనుగులను లెక్కించనున్నట్టు పేర్కొన్నారు. తుది నివేదికను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు పంపుతామన్నారు. జిల్లాలో 5 రేంజులు, అన్నమయ్య జిల్లాలో 4, తిరుపతిలో 3, విజయనగరం 3, పార్వతీపురంలో 3 రేంజుల పరిధిలో సర్వే సాగుతోందన్నారు.

ఏనుగుల దాడుల నివారణకు చర్యలు

జిల్లాలో ఏనుగుల దాడుల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అందులో భాగంగా ఎలిఫెంట్ ప్రూఫ్ ట్రెంచ్, సోలార్ హ్యాంగింగ్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఏనుగులు వలస జీవులని, ఎక్కువగా ఒకే ప్రాంతంలో ఉండడం లేదన్నారు. తరచూ కనిపిస్తున్న ప్రాంతాలను సర్వే చేసి అక్కడ రక్షణ వలయం ఏర్పాటు చేయనున్నామన్నారు.

ర్యాండమైజేషన్, శిక్షణ కార్యక్రమాలపై కసరత్తు

- కౌంటింగ్ కసరత్తుపై రాష్ట్ర ఎన్నికల అధికారి సమీక్ష
- జిల్లాలో ఏర్పాట్లను వివరించిన కలెక్టర్ షణ్మోహన్



కాన్ఫరెన్స్‌లో జిల్లా ఏర్పాట్లను వివరిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో కౌంటింగ్ ర్యాండమైజేషన్, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు పకడ్బందీగా కసరత్తు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, షణ్మోహన్ తెలిపారు. ఎన్నికల కౌంటింగ్‌కు చేపడుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా గురువారం విజయవాడ నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ చిత్తూరు సమీపంలో ఉన్న ఎస్వీ సెట్ కౌంటింగ్ సెంటర్‌లో 64 సీసీ కెమెరాల ద్వారా 24 గంటలు ప్రత్యేక నిఘా పెట్టామని, మూడంచెల భద్రత కల్పించినట్టు చెప్పారు. అసెంబ్లీకి, పార్లమెంట్‌కు 14 టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 25న ర్యాండమైజేషన్ నిర్వహించి, 28న ఓట్ల లెక్కింపు ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు అసెంబ్లీ నియోజకవర్గానికి 3, పార్లమెంట్‌కు 18 టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పలమనేరు ఆర్‌ఓ మనోజ్‌రెడ్డి, జీడీనెల్లూరు ఆర్‌ఓ వెంకటశివ, ట్రైనీ కలెక్టర్ హిమవంశీ పాల్గొన్నారు.

రేపు కంప్యూటర్ బేస్డ్ స్క్రీనింగ్ పరీక్షలు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో శనివారం ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారుల నియామకానికి కంప్యూటర్ బేస్డ్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి షణ్మోహన్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. చిత్తూరులోని సీతమ్స్, పూతలపట్టు మండలంలోని వేము, గంగవరం మండలంలోని మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 7 నుంచి 8.30 గంటల లోపు అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని, ఒక్క క్షణం ఆలస్యమైనా అనుమతి ఉండదని చెప్పారు.

సీ సర్టిఫికెట్ కేడెట్లకు ఉన్నత ఉద్యోగాలు



ఫైరింగ్ శిక్షణను పరిశీలిస్తున్న ఎన్‌సీసీ అధికారులు

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్‌సీసీలో సీ సర్టిఫికెట్ పొందే విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని తిరుపతి గ్రూపు కమాండర్ కల్నల్ యోగేష్ డోంగ్రా కోరి తెలిపారు. ఆయన గురువారం చిత్తూరులో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ శిక్షణా కార్యక్రమాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీలో సీ సర్టిఫికెట్ పొందిన కేడెట్లు ఇటీవల ఇండిగో ఎయిర్ లైన్స్‌లో సెక్యూరిటీ ఆఫీసర్ ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. అగ్నివీర్, పారామిలిటరీ, డిఫెన్స్ ఫోర్స్‌లోనూ ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎన్‌సీసీలో శిక్షణ పొందిన ఎంతో మంది ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. అనంతరం ఎన్‌సీసీ కేడెట్ల ఫైరింగ్ శిక్షణను పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ క్యాంప్ కమాండర్ లోకనాథన్, అధికారులు ప్రసాద్‌రెడ్డి, కార్తీక్, గిరిధర్ నాయక్, మహేష్ పాల్గొన్నారు.

వరసిద్ధుడి సేవలో సమాచార హక్కు కమిషనర్



కమిషనర్‌కు చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

కాణిపాకం: రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ హరిప్రసాద్‌రెడ్డి గురువారం కాణిపాక వరసిద్ధి వినాయకస్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వామి దర్శనం కల్పించి వేదపండితులతో ఆశీర్వచనం ఇప్పించారు. చిత్రపటం, స్వామి ప్రసాదం అందజేశారు. ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి, పర్యవేక్షకులు రమేష్ పాల్గొన్నారు.



నేటి నుంచి పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు
- రెండు పూటలా పరీక్షల నిర్వహణ



చిత్తూరులోని పీసీఆర్ జూనియర్ కళాశాల కేంద్రంలో సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాటు చేసిన డెస్కులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి పదో తరగతి, ఇంటర్మీడియట్ (సప్లిమెంటరీ) పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తామని తెలిపారు. పదో తరగతి రెగ్యులర్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని వెల్లడించారు. పది పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 15, ఇంటర్మీడియట్‌కు 31 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు నిర్దేశిత సమయంలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలుచేస్తున్నట్టు వెల్లడించారు. పరీక్షల పర్యవేక్షణకు ఫ్లెయింగ్ స్క్వాడ్స్, హైపవర్ కమిటీలను నియమించినట్టు పేర్కొన్నారు. పది సప్లిమెంటరీ పరీక్షలకు 2,059 మంది, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 7,442 మంది, ద్వితీయ సంవత్సరంలో 2,577 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.



సికింద్రాబాద్ సీనియర్ డీసీఎంగా బాలాజీ కిరణ్


బాలాజీ కిరణ్

తిరుపతి(అలిపిరి): దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డీసీఎంగా ఐఆర్‌టీఎస్ అధికారి వై.బాలాజీ కిరణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన వై.బాలాజీ కిరణ్ 2013 బ్యాచ్ ఐఆర్‌టీఎస్ అధికారి. ఈయన గతంలో గుంతకల్ డివిజన్ సీనియర్ డీఓఎంగా, సికింద్రాబాద్ డివిజన్ గూడ్స్ డీఓఎంగా, రామగుండం ఏరియా అధికారిగా పనిచేశారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED STAFF
తిరుపతి మరియు నెల్లూరు నందలి ప్రముఖ కార్పొరేట్ ఫెర్టిలిటీ సెంటర్ నందు పనిచేయుటకు ఈ క్రింది అనుభవం గల సిబ్బంది అర్జెంటుగా కావలెను.
* రిసెప్షనిస్ట్‌లు * అకౌంటెంట్‌లు * ఫార్మసిస్ట్‌లు * కౌన్సిలర్లు
* స్టాఫ్‌నర్సులు * ల్యాబ్ టెక్నీషియన్లు * ఫ్లోర్ మేనేజర్లు * మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు
* ఆఫీస్ బాయ్స్ * ఫెసిలిటీ మేనేజర్ * ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్
వివరములకు సంప్రదించవలసిన నెంబరు
80999 22900 (ఉ.10గం॥ల నుండి సా.6గం॥ల మధ్య)

Vacancies at
KINDER CARE SPECIAL SCHOOL, PALAMANER
Managed by CSA Trust
* SPECIAL EDUCATORS
* CAREGIVER TRAINEES
* NURSE
* PHYSIOTHERAPIST
* ACCOUNTANT
* DRIVERS with Heavy License & Minimum 5 Years Experience
Kindly Submit your Biodata with Copies of relevant certificates to csatrust@gmail.com or in the CSA Trust Office, Palamaner.
Contact Number: + 91 9000770268

దక్షిణ భారత దేశంలో పేరొందిన సిమెంట్ కంపెనీ వారికి చిత్తూరు జిల్లాలో అమ్మకాల నిర్వహణ కొరకు నైపుణ్యం గల సేల్స్‌ప్రొఫెషనల్స్ కావలెను.
ఆఫీసర్ - సేల్స్
అర్హత : అభ్యర్థులు ప్రధానముగా పట్టభద్రులై, 25-30సం.రాల వయసు కలిగి ఉండాలి.
సామర్థ్యం : కస్టమర్లతో చక్కగా మాట్లాడగలిగేవారు, సేల్స్ & మార్కెటింగ్ యందు వృత్తి నైపుణ్యంతో పాటు స్థానిక మార్కెట్ గురించి మరియు ప్రాంతీయ భౌతిక అవగాహన కలిగి ఉండాలి.
బాధ్యతలు: అమ్మకాలలో అభివృద్ధి కొరకు భావి డీలర్లను గుర్తించుట, రోజువారీ అమ్మకాల కార్యకలాపాలు, ఉద్యోగ బాధ్యతలుగా ఉంటాయి.
అనుభవం: బిల్డింగ్ మెటీరియల్స్ / కమొడిటీస్/స్టీలు/ఫర్టిలైజర్స్ /టెలికామ్/ రిటైల్ మేనేజ్‌మెంట్/ సిమెంట్/FMCG మొ.లగు వాటి అమ్మకాలలో. కనీసము 3-4 సం.రాల అనుభవము కలిగి ఉండాలి.
పరిశ్రమలో ఉత్తమమైనది సరితూగే జీతము + మంచి పని తీరుకు గుర్తింపు ఖచ్చితంగా లభిస్తుంది.
ఆసక్తి కల అభ్యర్థులు, తమ latest resume ఒక వారంలోగా telugustates1986@gmail.com కు పంపగలరు.

టమాట ధరకు రెక్కలు!



పలమనేరు: పలమనేరు హార్టికల్చర్ డివిజన్‌లో టమాట ధర గత నెలగా పెరుగుతూ వస్తోంది. ఇక్కడి మార్కెట్‌లో ప్రస్తుతం 15 కిలోల బాక్సు ధర రూ.500కు చేరుకుంది. బయటి రాష్ట్రాల నుంచి వ్యాపారులు జిల్లాలోని మార్కెట్లకు వస్తుండడం, ఇదే సమయంలో కర్ణాటక, ఏపీ, తమిళనాడులో వర్షాల కారణంగా సరుకు నాణ్యత తగ్గడంతో ధరల పెరుగుదలకు కారణమైందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ధరలు గిట్టుబాటుగా ఉండడంతో టమాట రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

* పలమనేరులో బాక్సు ధర రూ.500
* వర్షాలతో తగ్గిన సరుకు నాణ్యత
* జిల్లాలోని మార్కెట్లకు బయటి వ్యాపారుల రాక

పలమనేరు హార్టికల్చర్ డివిజన్‌లో సాగు వివరాలు

వేసవిలో సాధారణ సాగు	: 5వేల హెక్టార్లు
ప్రస్తుతం సాగైన పంట	: 3వేల హెక్టార్లు
ఇప్పుడు కోత దశలో ఉన్న తోటలు	: 2వేల హెక్టార్లు
ఏటా ఈ సీజన్‌లో మండీలకు వచ్చే సరుకు	: 100 లారీ లోడ్లు
ప్రస్తుతం మార్కెట్లకు చేరుతున్న సరుకు	: 60 లోడ్లు

బయటి వ్యాపారుల చూపు ఇక్కడి మార్కెట్లవైపే..

పలమనేరు హార్టికల్చర్ డివిజన్‌లో పలమనేరు, పుంగనూరు, వీ.కోట, సోమల, సదుంలో టమాట మార్కెట్లున్నాయి. ఖరీఫ్ సీజన్ ఆరంభానికి ఇక్కడి మార్కెట్లకు వంద లోడ్లు టమాటాలు రావాల్సి ఉండగా ఇప్పుడు 60లోడ్లు మాత్రమే వస్తున్నాయి. కొన్ని రోజులుగా మూడు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా టమాటాకు రింగ్ అవుట్లు, నల్లమచ్చ, క్రాక్స్ వస్తున్నాయి. దీంతో కాయల నాణ్యత తగ్గి యాభై బాక్సులు మాత్రమే మార్కెట్‌కు వస్తున్నాయి. ఫలితంగా డిమాండ్ కంటే సప్లయ్ తగ్గింది. ఇదే సమయంలో మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో టమాట పంట తక్కువగా ఉంది. ప్రస్తుతం పలమనేరు, పుంగనూరు, కర్ణాటకలోని కోలారు, అన్నమయ్య జిల్లా, అనంతపురం ప్రాంతాల నుంచి మాత్రమే టమాటాలు వివిధ ప్రాంతాల మార్కెట్లకు వస్తున్నాయి. దీంతో బయటి రాష్ట్రాల వ్యాపారులు ఇక్కడి మార్కెట్లకు వస్తున్నారు. సరఫరా లేకపోవడం తగ్గడం, ఇదే సమయంలో డిమాండ్ ఎక్కువగా ఉండడంతో ధరలు పెరుగుతున్నాయి.

ధరలు ఆశాజనకం



బయటి రాష్ట్రాల్లో టమాటాలు లేకపోవడం, వర్షాల కారణంగా కాయల నాణ్యత తగ్గడంతో ధర పెరిగింది. ఈ నెలంతా ధరలు ఆశాజనకంగానే ఉండే అవకాశం ఉంటుంది. ఇప్పుడు పిందె దశలో ఉన్న తోటలకు సైతం ధరలు బాగానే ఉండొచ్చు.

-డాక్టర్ కోటేశ్వరావు, ఉద్యానశాఖ సహాయ సంచాలకులు

ఈ మాత్రం ధరలుంటే నష్టం రాదు



గత మూడేళ్లుగా టమాట సాగు చేస్తున్నా. ఎప్పుడు ధరలుంటాయో తెలీదు. అంతా అదృష్టం అనుకోవాలి. కొన్నిసార్లు కనీసం పంట పెట్టుబడి రాక అప్పుల పాలయ్యాను. ఈ సీజన్‌లో ఇప్పుడు ధరలు బాగానే ఉన్నాయి. ఈ మాత్రం ధరలున్నా రైతుకు నష్టం రాదు.

-గోవిందురెడ్డి, టమాట రైతు, బేరుపల్లె, పలమనేరు

పొలాలపై ఏనుగుల దాడి

పులిచెర్ల(కల్లూరు) : మండలంలోని ఎల్లంకివారిపల్లె, మంగళంపేట పరిసర ప్రాంతాల్లోని మామిడి తోటలపై ఏనుగులు దాడి చేశాయి. తోపుల్లోని డ్రిప్ పైపులు, పైపు లైన్లను ధ్వంసం చేశాయి. దీంతోపాటు మామిడి కొమ్మలను విరిచేశాయి. నష్టపరిహారాన్ని అందించి ఏనుగుల బారి నుంచి పంటలను కాపాడాలని బాధితులు కోరుతున్నారు.

WANTED
SALES EXECUTIVES
(Required sales executives with 3 to 5 years in sales) to work at
AMARON BATTERY DISTRIBUTION AGENCY, Tirupati.
Suitable Salary based on experience
Send your resume to email : rcsivaji@gmail.com
Whatsapp No. 97041 90123

ఫలితాలపై విశ్లేషణల జోరు

* గుడుపల్లి మండలంలో అత్యధిక ఓటింగ్ 92.41 శాతం
* చిత్తూరు అర్బన్‌లో అత్యల్పంగా ఓటింగ్ 77.76 శాతం
* ఓటింగ్ సరళిపై మండలాల్లో చర్చలు
* ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ
* ఓట్ల లెక్కింపునకు ఇక 11 రోజులే


ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు (ఫైల్)

చిత్తూరు కలెక్టరేట్ : ఈ నెల 13వ తేదీతో సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. పోటీలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికల్లో గెలుపొందేందుకు వ్యూహ ప్రతివ్యూహాలతో ముందుకు కదిలారు. ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమైంది. పోలింగ్ ముగిసిన రోజు నుంచి జిల్లాలోని గ్రామాల్లో ఉన్న రచ్చబండల వద్ద జూన్ 4వ తేదీన వెల్లడించే ఎన్నికల ఫలితాలపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఏ ఇద్దరు కలిసినా ఎన్నికల ఫలితాలపైనే చర్చించుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 15,63,911 మంది ఓటర్లు ఉండగా, 13,62,008 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 87.09 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 31 మండలాల్లో నమోదైన పోలింగ్ శాతాన్ని బేరీజు వేసుకుని విశ్లేషణలు చేస్తున్నారు.

అత్యధికంగా గుడుపల్లిలో 92.41 శాతం

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో అత్యధికంగా కుప్పం నియోజకవర్గంలోని గుడుపల్లె మండలంలో 92.41 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. ఆ నియోజకవర్గంలో నాలుగు మండలాలు, ఒక మున్సిపాలిటీ ఉంది. కుప్పం నియోజకవర్గంలో 2,25,775 మంది ఓటర్లు ఉండగా, 2,02,920 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ నియోజకవర్గం మొత్తం 89.88 శాతం పోలింగ్ నమోదైంది. గుడుపల్లి మండలంలో 92.41 శాతం నమోదైంది. కుప్పం మున్సిపాలిటీలో 39,023 మంది ఓటర్లుండగా 32,625 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మిగిలిన 6,398 మంది ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. అత్యధికంగా ఓటింగ్ నమోదైన గుడుపల్లి మండలంలో 35,458 మంది ఓటర్లకు గాను 32,766 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మండలంలో మహిళలకంటే పురుషులే అత్యధికంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

అత్యల్పంగా చిత్తూరు అర్బన్ 77.76 శాతం

జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల్లో చిత్తూరు అర్బన్‌లో అత్యల్పంగా 77.76 శాతం పోలింగ్ నమోదైంది. ఎప్పటిలాగే ఈ సార్వత్రిక ఎన్నికల్లో చిత్తూరు నగర వాసులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంలో అలసత్వం చూపించారు. జిల్లా కేంద్రమైన చిత్తూరు అర్బన్ మండలంలో 1,43,284 మంది ఓటర్లున్నారు. ఇందులో పోలింగ్ రోజున 1,11,420 మంది మాత్రమే ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మిగిలిన 31,864 మంది ఓటు హక్కుకు దూరమయ్యారు. అత్యధికంగా అక్షరాస్యులుండే చిత్తూరు నగరంలో వేల సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవడంపై ఆసక్తి చూపకపోవడమేమిటని రాజకీయ విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

అన్ని మండలాల్లో 76 శాతానికి పైగానే..

జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో పోలింగ్ 76 శాతానికి పైగానే నమోదైంది. పోలింగ్ ముగిసిన మరుసటి రోజు నుంచి అభ్యర్థులు వారి అనుచరులు బూత్‌ల వారిగా పోలింగ్ సరళిపై విశ్లేషణ చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాల్లో 60 నుంచి 70 శాతం, 70 నుంచి 80 శాతం, 80 నుంచి 90 శాతం పోలింగ్ జరిగిన కేంద్రాలే ఎక్కువగా ఉన్నాయి. దాదాపు ఈ శాతంలోనే ఎక్కువ పోలింగ్ జరిగింది. గ్రామాల వారిగా తమ వైపు నిలబడే ఓటర్ల లెక్కలను గ్రామస్థాయి నాయకుల ద్వారా అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. సామాజిక వర్గాల ప్రకారం ఎవరు, ఏ పార్టీ వైపు మొగ్గు చూపేందుకు అవకాశం ఉందన్న చర్చ కూడా నడుస్తోంది. ఎవరెవరికి ఏ అంశాలు అనుకూలంగా మారాయి? గెలుపు ఏ విధంగా ఉండబోతుంది? గ్రామాల వారిగా మెజార్టీ వచ్చేందుకు ఏ పార్టీకి అవకాశం ఉంది? అనే లెక్కలు జోరుగానే వేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల ఫలితాలపై పక్క రాష్ట్రాలు సైతం ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నాయి.

ఓట్ల లెక్కింపునకు ఇక 11 రోజులే.....

ఈ నెల 13న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల సంఘం నాలుగో దశలో ఎన్నికలు నిర్వహించింది. 2019లో ఫలితాల కోసం 41 రోజులు వేచి చూడాల్సి రాగా ఈ సారి 21 రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాలుగో దశలోనే ఎన్నికలు జరగడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఎన్నికల కౌంటింగ్ జూన్ 4వ తేదీన నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపునకు 11 రోజులు ఉండడంతో అభ్యర్థులు, ఓటర్లు ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.

మండలాల వారిగా ఓట్లు ఇలా..

గుడుపల్లి మండలంలో 32,766 మంది ఓట్లు వేయగా 92.41 శాతం, పలమనేరు రూరల్‌లో 21,800(92.08 శాతం), బైరెడ్డిపల్లిలో 39,851 మంది (91.78 శాతం), నగరి రూరల్‌లో 24,774 (91.41 శాతం), శాంతిపురంలో 43,759 (91.40), కుప్పం రూరల్‌లో 52,360 (91.09 శాతం), పుంగనూరు రూరల్‌లో 39,067(90.89 శాతం), పెద్దపంజాణిలో 40,552(90.57శాతం), విజయపురంలో 20,162 (90.55 శాతం), చిత్తూరు రూరల్‌లో 21,976 (90.39 శాతం), రామకుప్పంలో 41,410 (90.15 శాతం), పెనుమూరులో 29,249 (90.00 శాతం), ఎస్‌ఆర్ పురంలో 26,337 (90.00 శాతం), గంగవరంలో 39,415 (89.97 శాతం), నింద్రలో 18,737 (89.59 శాతం), పూతలపట్టులో 33,450 (89.42 శాతం), పుత్తూరు రూరల్‌లో 17,165 (89.17 శాతం), గుడిపాలలో 31,392 (89.05 శాతం), జీడీ నెల్లూరులో 47,884 (88.73 శాతం), తవణంపల్లిలో 38,014 (88.50 శాతం), వెదురుకుప్పంలో 31,957 (88.25 శాతం), చౌడేపల్లిలో 31,231 (88.10 శాతం), బంగారుపాళ్యంలో 52,033 (87.71 శాతం), పాలసముద్రంలో 15,621 (87.63 శాతం), సోమలలో 30,325 (87.53 శాతం), కార్వేటినగరంలో 30,729 (87.35 శాతం), రొంపిచెర్లలో 19,592 (87.17 శాతం), వడమాలపేటలో 21,768 (87.08 శాతం), పులిచెర్లలో 27,601 (86.87 శాతం), సదుంలో 24,243 (86.81 శాతం), ఐరాలలో 35,557 (86.64 శాతం), వి.కోటలో 61,074 (86.45 శాతం), యాదమరిలో 34,676 (86.10 శాతం), నగరి అర్బన్‌లో 40,502 (84.34 శాతం), కుప్పం అర్బన్‌లో 32,625 (83.60 శాతం), పుత్తూరు అర్బన్‌లో 33,291 (83.19 శాతం), పుంగనూరు అర్బన్‌లో 34,857 (79.91 శాతం), పలమనేరు అర్బన్‌లో 32,777 (78.85 శాతం), చిత్తూరు అర్బన్‌లో 1,11,420 (77.76 శాతం) పోలింగ్ నమోదైంది.

కనుల పండువగా గరుడ వాహన సేవ


గరుడ వాహనంపై ఊరేగుతున్న స్వామి వారు

కాణిపాకం: కాణిపాక శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయ అనుబంధ శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజ స్వామి ఆలయంలో గురువారం పౌర్ణమిని పురస్కరించుకుని గరుడ వాహన సేవను కనుల పండువగా నిర్వహించారు. రాత్రి స్వామి వారికి అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన గరుడ వాహనంపై స్వామిని కొలువుదీర్చి ఊరేగించారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానము
శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా
టెండర్ ప్రకటన
Rc.No.B4/2339/2024 Dt: 23.05.2024
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము, శ్రీకాళహస్తి నందలి స్టేషనరీ విభాగమునకు సంబంధించిన అవసరమైన స్టేషనరీ ఐటమ్స్ యొక్క ఈ-ప్రొక్యూర్‌మెంట్ / సీల్డ్ టెండర్లు ఈ క్రింది తెలిపిన విధముగా కోరడమైనది.

క్రమ సంఖ్య	టెండరు వివరాలు	ఒక సంవత్సర కాలపరిమితి	టెండరు షెడ్యూల్ జారీచేయు తేది	టెండరు షెడ్యూల్ సమర్పించు తేది
1.	స్టేషనరీ ఐటమ్స్	01.07.2024 నుండి 30.06.2025 వరకు	08.06.2024 నుండి 10.06.2024 వరకు ఉ.10.00గం.ల నుండి సా. 05.00 గం.ల వరకు	11.06.2024 ఉదయం 10.30 నుండి మ.01.00 గం.ల వరకు

కావున పై తెలిపిన టెండర్ల యందు పాల్గొనదలచువారు వివరముల కొరకు సెల్ ఫోన్ నెం. 9701732734 & 9581774914 ల ద్వారా మరియు www.eprocurement.gov.in ద్వారా లేదా దేవస్థాన కార్యాలయం పనివేళల యందు స్వయముగా సంప్రదించి తెలుసుకొనవలయును. సీల్డ్ టెండరు షెడ్యూల్ కొరకు తేది: 27.05.2024 నుండి 06.06.2024 సా. 05.00 గం.ల వరకు దరఖాస్తులు స్వీకరించబడును.
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలో... సం/- యస్.వి.నాగేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి

బ్యాంకు అధికారుల తీరుపై నిరసన

* పథకాలు, పింఛన్ నగదు పాత బకాయిలకు జమ
* బ్యాంకు ఎదుట ఆందోళనకు దిగిన బాధితులు

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం సప్తగిరి గ్రామీణ బ్యాంకు అధికారులు అత్యుత్సాహాన్ని చూపుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన వైఎస్సార్ చేయూత, ఆసరా, పింఛన్ నగదును పాత బకాయిలకు మళ్లిస్తుండడంపై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అది కూడా ఏడాది క్రితం ఇందిర క్రాంతి పథకంలో ఏపీఎం, సిబ్బంది గిరిజన, దళిత మహిళల పేరిట బినామీ డ్వాక్రా సంఘాలను సృష్టించి రూ.3కోట్లకు పైగా నిధులను స్వాహా చేసిన బకాయిలకు అదే మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన నగదును జమ చేసేందుకు బ్యాంకు అధికారులు ప్రయత్నిస్తుండడంతో నిరుపేద వర్గాల వారు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారికి మద్దతుగా సీపీఐ ఆధ్వర్యంలో గురువారం వరదయ్యపాళెంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఎదుట బాధితులు నిరసన తెలిపారు. నిరక్షరాస్యులైన గిరిజనుల పేరిట పెద్దఎత్తున డ్వాక్రా రుణాలను గోల్‌మాల్ చేశారని, అక్రమాలకు పాల్పడిన ఇందిర క్రాంతి పథకం ఏపీఎంను అరెస్టు చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్నిరాజ్ ఆరోపించారు. అక్రమాలు చేసిన వారిని అరెస్టు చేయకుండా, ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన సంక్షేమ పథకాల నిధులను అక్రమ బకాయిలకు మళ్లించడమేమిటని బ్యాంకు అధికారులను ఆయన ప్రశ్నించారు. నెలసరి పింఛనే ఆధారంగా వృద్ధులు జీవిస్తున్న తరుణంలో ఆ నగదును కూడా బకాయిలకు జమ చేస్తూ బ్యాంకు మేనేజర్ అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు సమస్యను విన్నవించి తక్షణమే లబ్ధిదారులకు నగదు పంపిణీ చేయాలని బ్యాంకు అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.

ఆరోగ్యశ్రీ క్లెయిమ్స్ పరిష్కారానికి చర్చలు


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

తిరుపతి అర్బన్: ఆరోగ్యశ్రీ పెండింగ్ క్లెయిమ్స్‌లో 50 శాతం విడుదలకు చర్యలు జరుగుతున్నాయని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వివరించారు. కలెక్టరేట్‌లో ఆయన గురువారం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ప్రైవేట్ ఆస్పత్రుల మేనేజింగ్ డైరెక్టర్లలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కొంత మొత్తంలో క్లెయిమ్‌లను విడుదల చేసిందని చెప్పారు. ఆరోగ్య సేవలు నిలిపివేస్తే లబ్ధిదారులకు వచ్చే ఇబ్బందులను వివరించారు. ఆస్పత్రులకు పెండింగ్‌లోని క్లెయిమ్‌ల విడుదలకు సంబంధించి ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో చర్చలు కొనసాగుతున్నాయి చెప్పారు. నిధుల విడుదలకు చర్యలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఎన్నికల కోడ్‌ను పరిగణనలోకి తీసుకుని ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించాలని కోరారు. జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, జిల్లా మేనేజర్ శివకుమార్, సంకల్ప హాస్పిటల్ అధినేత డాక్టర్ నాగరాజు, డాక్టర్ అనంతనాగ్, వెంకటరమణ హార్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వెంకట రమణ, సాయి సుధా హాస్పిటల్ యజమాని డాక్టర్ సుధారాణి, స్నేహ హాస్పిటల్ యజమాని డాక్టర్ ఓ.రమేష్, రష్ హాస్పిటల్ డాక్టర్ శివకుమార్, అమర హాస్పిటల్ సీఈవో వేణుగోపాల్, రమాదేవి హాస్పిటల్ సీఈవో చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education
COACHING
ఇంటర్ నుంచే-Inter+IAS, Degree నుంచే-Degree+IAS, B.Tech/Degree ఉంటే Exclusive IAS.మీ లక్ష్యం ఏదైనా UPSC/ APPSC/SSC/Bank Jobs/Any Govt. Jobs. వెంటనే సంప్ర. Dr.Gindi's IAS Academy, M.R.పల్లి సర్కిల్, తిరుపతి, 7815938388.

DIRECT FINAL YEAR
Last Chance: 10th, Inter, Direct Degree (Disc). BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

ONE SITTING
ఒకే సం//లో Degree, Inter, Diploma, B.Tech, GNM, ANM, Ph.D(All), Aarya College, Tirupati. Cell: 9393622612

ASTROLOGY
ఆర్థిక సమస్యలు, అనారోగ్యం, చెడు ప్రయోగాలు, విద్య, ఉద్యోగం, వివాహ జీవితం, సంతానం, కోర్టు వ్యవహారాలు, నరదృష్టి, ఇలా మీ సమస్య ఏదైనా సరే.. గుప్త జ్యోతిష్య ఆధారంగా ఎన్నో సంచలనమైన విషయాలు ముందుగానే చెప్పిన ప్రముఖ జ్యోతిష్యులు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఉపాసకులు శ్రీ కృష్ణమాచార్య గురూజీని కలిసి మీ జీవితంలోని ప్రతి సమస్యకు శాంతిక విధానంలో పరిష్కారం పొందండి. ✆ 9849933806

PERSONAL CARE

CHANGE OF NAME
I, Kusakula Mohan Reddy S/o Kusakula Raghava Reddy residing at D.No.1-45, Nennuru,Ramachandrapuram(M),Tirupati Dist,A.P.My name is Kusakala MohanReddy (Old Name)herein after Kusakula Mohan Reddy(New Name).Affidavit Dt.23.05.2024.

(Old name) Veerappa Reddy Gajendrudu S/o Venkata Reddy Veerappa Reddy Resident of D. No 17-89, LS Nagar, Tirupati. Tpt DT, AP.I have changed my name Veerappa Reddy Gajendra Reddy (New name)

TOURS & TRAVELS
దసరా సందర్భంగా రాజస్థాన్ రైలుయాత్ర తేది 01-10-2024, 11రోజులు టిక్కెటు 1కి 21,000/-. (భోజనం, ACరూం + ACబస్సు) K.వాసు, నెల్లూరు. సంప్రదించండి: 94913 40504.

Wanted
ప్రముఖ MNC కంపెనీ, తిరుపతి నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్, గోడౌన్ ఇంచార్జ్ కావలెను. Qual: 10th to Degree. Cont: 9908918333

పాకాలలోని ప్రముఖ స్కూల్‌లో పనిచేయుటకు టీచర్లు (అన్ని సబ్జెక్టులు) మరియు హెవీ లైసెన్సు కలిగిన డ్రైవర్లు, ఆయాలు కావలెను. జీ. 8K to 25K. 6302782728, 7569115822.

తిరుపతిలో వివిధ బ్రాంచీలు గల హోటల్ (లాడ్జ్) నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్- 10, హౌస్ కీపింగ్-6, వాచ్‌మెన్లు-3 కావలెను.70939 56342.

Rtd. Employee/VRS మరియు Qualified సీనియర్ సిటిజన్స్‌కి సువర్ణ అవకాశం తిరిగి మీ పూర్వ వైభవాన్ని పునర్నిర్మించడం కొరకు సంప్ర: Kuber Residency, TPT. 9440882654

చిత్తూరు కొంగారెడ్డిపల్లిలోని ప్రముఖ దంత వైద్యశాల నందు పనిచేయుటకు అమ్మాయిలు, అబ్బాయిలు కావలెను. సంప్రదించండి సెల్: 79813 99088.

రాఘవ ఆటో ఫైనాన్స్ వెంకటగిరి,గూడూరు, కోట,నాయుడుపేట, సూళ్ళూరుపేట, పొదలకూరు,నెల్లూరు బ్రాంచిలలో పని చేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత : డిగ్రీ. సెల్: 98591 84121.

రమణ విలాస్, రేణిగుంట నందు పనిచేయుటకు అనుభవం గల క్యాషియర్, వెయిటర్స్, క్లీనర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 8639258775.

తిరుపతి టౌన్ పరిధిలో ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీ తరపున సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు: 50సం. లోపు. 10th/ ఇంటర్, జీ: 12,500. ✆ 76808 48899.

Wanted High School Teachers for all Subjects (Full Time) for a reputed School at Mangalam, Tirupati, Salary:25K, 8179467247.

నెల్లూరులోని ప్రముఖ మాల్‌లో పని చేయుటకు 20-35సం.లోపు సెక్యూరిటీ గార్డ్స్, Qual: 10th, ఎత్తు: 5.8 ft ,హౌస్ కీపింగ్ హెల్పర్స్ కావలెను. మంచి జీతం, PF, ESI, గ్రాట్యుటీ, వార్షిక బోనస్, ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. దూర ప్రాంత అభ్యర్థులకు బ్యాచిలర్ వసతి, భోజనం కల్పించబడును. Contact: 77949 99364, 79977 66000.

తిరుపతి జిల్లాలో క్రొత్తగా ప్రారంభించిన మా యాడ్ ఏజెన్సీ ఆఫీస్‌లో జాబ్ చేయుటకు 25 స్త్రీ/పురుషులు కావలెను. జీ.14 వేలు+DA 6 వేలు+ఉచిత వసతి, Q:10th-డిగ్రీ. సింధూ ప్రమోషన్స్, 33 లే అవుట్, TPT. 95024 00850

కన్సల్టెన్సీ కాదు.VIPఇండ్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000 -40000.,ఫ్రీరూం+భోజనం. HYD.8317512135

ప్రైవేట్ మినీ బ్యాంకులలో పని చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. స్థలం: కుప్పం, పలమనేరు, చిత్తూరు జిల్లా. సంప్ర: 9704013331.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం ఇవ్వాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే దానితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/- అదనపు లైనుకు రూ. :90/- ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
CONTACT : 9440166091, 9951602970